జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, ఫిబ్రవరి 4 , 2026 పేజీలు: 4

# మున్సిపల్ ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

--ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు
--రెండోవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియతో మున్సిపాలిటీలకు ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి
--నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.
మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి ఎన్నికల

# మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న 1వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుల సుజాత సతీష్ కు అలాగే 19వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. టౌన్ లో గడపగడపకు ప్రచారానికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని

# మున్సిపోల్స్‌లో రెబెల్స్ బెడద




మహబూబ్‌నగర్ : ఋన్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ఉత్కంఠభరితంగా మారింది. ముందు ఇంటి పోరు గెలిచి, తర్వాత రచ్చ పోరు గెలవాల్సిన పరిస్థితి వచ్చింది. సొంత పార్టీ వారే లెక్కకు మించి నామి నేషన్లు వేయడంతో, ప్రధాన పార్టీలకు వారిని బుజ్జగించడం సవాలుగా మారింది. దీన్ని పరిష్కరించేందుకు ఎక్కడికక్కడ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేశారు. నామినేషన్ల ఉపసంహరణకు 3వ తేదీ వరకు మాత్రమే సమయం ఉంది. అదే రోజు బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను ఎన్నకల సంఘం వెబ్సైట్లో పొందువరుస్తుంది. ఈ నేపథ్యంలో పోటీకి దిగిన వారిని తమ దారిలోకి తెచ్చుకోవల్సిన అవసరం ఉంది.
మరోవైపు టికెట్ దక్కక దిగులు పడుతున్న వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రత్యర్థి పార్టీ ఎత్తులు వేస్తోంది. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు మొత్తం 29,694 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా మున్సివల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన (స్క్రూటీన్నీ) ప్రక్రియ ముగిసింది. అభ్యర్థులిచ్చిన సమాచారాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి 19,608 నామినేషన్ పత్రాలను ఒకే చేశారు. వాటిలో కాంగ్రెస్ నుంచే 10,024 అంటే దాదాపు మూడో వంతు ఉన్నాయి. మొత్తం 2,996



# మున్సిపల్ ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

విధులు నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 49 పోలింగ్ కేంద్రాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 44 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి అదనంగా 20 శాతం సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు.

మొత్తం 131 పోలింగ్ కేంద్రాలకు గాను 159 మంది ప్రిసైడింగ్ అధికారులు, 159 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 474 మంది ఇతర పోలింగ్ అధికారులు (ఓపిఓలు) ను ఆయా మున్సిపాలిటీలకు కేటాయించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ నెల 11న జరగనున్న పోలింగ్ సందర్భంగా 131 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ జరిగే రోజున వెబ్‌కాస్టింగ్ ద్వారా రికార్డింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేకంగా అలంకరించి ఒక్క మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఈవో రమేష్ కుమార్, సీతారాం నాయక్, సింహ పాల్గొన్నారు




# భరతనాట్యంలో మెరిసిన దేదీప్య గాయత్రి సహస్ర




వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రానికి చెందిన దేదీప్య, గాయత్రి సహస్ర ఆదివారం తెలంగాణ జాగృతి కళాసభ ఆధ్వర్యంలో చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభ లో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో స్టూడియో 5 విద్యార్థులు దేదీప్య, గాయత్రి సహస్రం భరతనాట్యంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి నిర్వాహకుల చేత అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు.అల్వాల్ లోని జెనసిస్ నోవా స్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి తరగతి చదువుతున్న దేదిప్య, రెండవ తరగతి చదువుతున్న గాయత్రి సహస్ర లకు పాఠశాల డైరెక్టర్ అఖిల రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా రెడ్డి, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ స్టూడియో 5 నృత్య శిక్షణ కేంద్రంలో పూర్ణిమ నృత్య ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నామని భవిష్యత్తులో ఇంకా అత్యుత్తమ ప్రదర్శనలు ప్రదర్శించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా స్టూడియో 5 నిర్వాహకులు చందు, చాందిని లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు







అభ్యర్థించారు.కొల్లాపూర్ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆదర్శ మున్సిపాలిటీగా కొల్లాపూర్ ను తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. పట్టణంలో 19 వార్డులకు గానూ 19 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కొల్లాపూర్ మున్సిపాలిటీలో ఎలాంటి పరిపాలన చేశారో ప్రజలకు తెలుసు కబ్జాలు దౌర్జన్యాలు లాలూచీలను పట్టణ వాసులు ఇంకా మరిచిపోలేదు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని తెలిసి కూడా ధనబలం ఉన్న నేతను నా మీద కొపంతో కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గా పంపించారు. డబ్బులతో ఓటర్లను కొందామని చూస్తున్నారు మళ్లీ అలాంటి ఆగడాలు పునరావృతం ఉండాలంటే కొల్లాపూర్ పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నిజాయితీ పాలన అభివృద్ధి పనులు కొనసాగుతాయని కక్ష్య సాధింపులు ఉండవని చెప్పారు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని పుర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి మునిసిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయండి.... మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్ జనవరి.3 ప్రజా జ్యోతి**

పట్టణ పరిధిలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు 19 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్ల అభ్యర్థుల కు బి ఫారం లను ఇచ్చి అనంతరం కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే ప్రజల్లో ఆ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి.. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయండిమున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయం సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల బరిలో భారత రాష్ట్ర సమితి ఘనవిజయం సాధించి కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగరవేయాలని పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.
మంగళవారం పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులతో కార్యకర్తలతో మాట్లాడారుప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే ప్రజల్లో ఆ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని మాజీ ఎమ్మెల్యే బీరం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన ద్రోహాన్ని ఇచ్చిన హామీల అమలులో విఫలమై మోసం చేసిన తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొందని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారనే ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న వారం రోజుల పాటు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కష్టపడితే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ముందు ప్రతిపక్షాలు నిలవలేకపోయాయని అప్పట్లో కాంగ్రెస్, బీజేపీలు కేవలం తక్కువ స్థానాలకే పరిమితమైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఎన్నికల వ్యూహంలో భాగంగా సమన్వయం కీలకమని స్పష్టం చేశారు.పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి త్యాగం చేసిన ప్రతి నాయకుడి ఇంటికి అభ్యర్థులు స్వయంగా వెళ్లి వారిని ప్రచారంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. వారికి తగిన గౌరవం ఇచ్చి కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన బాధ్యత మున్సిపల్ సమన్వయకర్తలపై ఉందన్నారు. చివరి ఘట్టమైన ప్రచారంపై దృష్టి సారిస్తూ ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అందరిగెలుపు గుర్రాలను గట్టెక్కించేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.
అభ్యర్థుల గెలుపుతో పాటు పోలింగ్ రోజున ఓటింగ్ శాతం పెంచడం పైన కూడా నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.
ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు క్రమశిక్షణతో పార్టీ తరఫున ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



# ఫిబ్రవరి నెల చివరి వరకు కొనసాగనున్న చలి

తెలంగాణలో చలి తీవ్రత (ఔమ్ఘ్ప్త్రవతీ) ఫిబ్రవరి నెల చివరి వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉదయం, రాత్రి వేళల్లో చలి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఫిబ్రవరి 7, 8 తేదీల వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.పగటి ఉష్ణోగ్రతలు 29 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉండగా, రాత్రి ఉష్ణోగ్రతలు 14 నుంచి 16 డిగ్రీల వరకు పడిపోయే అవకాశముంది. దీంతో ప్రజలు ఉదయం వేళల్లో స్వల్ప చలి, మబ్బుల వాతావరణాన్ని అనుభవిస్తున్నారు.
రాబోయే 10 రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా వర్షపాతం కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఆకాశం సాధారణంగా నిర్మలంగా ఉండే అవకాశం ఉండటంతో వ్యవసాయ పనులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అధికారులు చెబుతున్నారు.గత ఏడు సంవత్సరాలలో ఇది అత్యంత ఆహ్లాదకరమైన శీతాకాలాలలో ఒకటిగా నిలిచిందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. చలి తీవ్రత అధికంగా లేకపోయినా, చల్లని వాతావరణం ప్రజలకు సుఖమైన అనుభూతిని ఇస్తోందని, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేవారికి ఇది అనుకూలంగా ఉందని తెలిపారు.



# తగు జాగ్రత్తలు తీసుకొని కాన్సర్ మహమ్మారిని దూరం చేయండి

**- అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్**
**"అంతర్జాతీయ కాన్సర్ డే "**





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 03 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా మంగళవారం నాడు "అంతర్జాతీయ కాన్సర్ డే " సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట లోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సహకారంతో విద్యార్థులతో కాన్సర్ వ్యాధి గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదులుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్ హాజరయ్యారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాన్సర్ మహమ్మారి గురించి తెలుసుకొని దానిని నిర్మూలించడానికి తమవంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇట్టి సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా, క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం ఈ దినోత్సవం లక్ష్యం. క్యాన్సర్ అనేది ఒక మహమ్మారి వ్యాధి, దీనిని ముందుగానే గుర్తిస్తే నయం చేయవచ్చు. క్యాన్సర్‌కు కారణమయ్యే జన్యుపరమైన కారణాలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం, మద్యపానం, ధూమపానం. బాధ్యత గల పౌరులుగా మనవంతు భాగంగా, క్యాన్సర్‌ను నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడం, కాలుష్యానికి దూరంగా ఉండడం, మద్యపానం, ధూమపానం మానేయడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటివి పాటించాలని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కె. లక్ష్మీపతి విద్యార్థులతో మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడానికి వైద్య పరీక్షలు అవసరమని క్రమం తప్పకుండా స్క్రీనింగ్ లాంటి పరీక్షలు చేయించుకోవాలని, సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వీటి గురించి అవగాహన పెంచడం ద్వారా, మనం ఈ వ్యాధిని నివారించవచ్చు, ముందుగానే గుర్తించవచ్చు, మరియు సరైన చికిత్స పొందొచ్చని తెలిపారు. హాజరైన అతిధులు కాన్సర్ అవగాహనతో పాటు విద్యార్థులకు అవసరమైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్నిజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు కళాశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు కాన్సర్ పై అవగాహన కల్పించి, కాన్సర్ నిర్మూలనకు మన వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల భోధన, బోధనేతర సిబ్బంది తో పాటు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, న్యాయ శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

# గూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-మధుమేహం లో భాగంగా మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు తప్పనిసరి: వైద్యులు**
**-60 మందికి పరీక్షలు.. 15 మందికి రెటినో సమస్యలు**



**చిన్నంబావి,ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)**
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మిషన్ మధుమేహం కార్యక్రమంలో భాగంగా గూడెం గ్రామంలో ఉచిత డయాబెటిస్ రెటినోపతి (కంటి దృష్టి) వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఉమ్మడి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ సింగోటం శోభ ప్రారంభించారు. డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఖాదర్, డాక్టర్ వినయ్ సాగర్ నేతృత్వంలోని వైద్య బృందం గూడెం గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించింది. మధుమేహం ఉన్నవారు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే కంటి చూపు మందగించడం, రెటినో సమస్యలు రావడంతో పాటు శరీరంలోని ఇతర అవయవాలపై కూడా ప్రభావం చూపుతుందని వైద్యులు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 60 మంది మధుమేహ రోగులను పరీక్షించగా, వారిలో 15 మందికి రెటినో సమస్యలు గుర్తించి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికీ ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ విక్రమ్ కుమార్ యాదవ్, ఏఎన్ఎం రాధిక, ఆశా వర్కర్లు యశోదబాయి, రామచంద్రమ్మ, గ్రామ పెద్దలు బాలస్వామి, సతీష్ యాదవ్, పెద్ద గాలేన్న, గొంది పర్ల స్వామి, కుమ్మరి వెంకటయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్ తనిఖీలలో 7 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం: సిఐ శివ శంకర్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి)**
మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శ్రూా గారి ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలోని ఎర్రమన్ను గుట్ట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో ఎఫ్ఎస్టీ (ఖీూ) టీమ్, పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి యద్గిరి నుంచి సికింద్రాబాద్‌కు తరలిస్తున్న సుమారు 7 కేజీల వెండి ఆభరణాలను అధికారులు గుర్తించారు. వెండి ఆభరణాలకు సంబంధించిన తగు ఆధారాలు చూపించాలని కోరగా, సంబంధిత వ్యక్తి సరైన పత్రాలు సమర్పించలేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్టీ టీమ్‌కు అప్పగించడం జరిగింది. ఈ తనిఖీల్లో నారాయణపేట పట్టణానికి చెందిన యాదయ్య మరియు రూరల్ కానిస్టేబుల్ ఆనంద్ గౌడ్‌లు, ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు సిఐ శివ శంకర్ ల ఆధ్వర్యంలో పాల్గొని వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.
స్వాధీనం చేసిన వెండి ఆభరణాలను రాత్రి 12:00 గంటల సమయంలో గ్రీవియన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది అని అధికారులు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థులకు బి ఫామ్ లోను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 03:**
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలవేళ అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్,వడ్డేపల్లి,ఐజ మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బి పామ్ లను శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీఓ, ధనుంజయ రాజు



**చిన్నంబావి,ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద దగడ గ్రామ పంచాయతీలోని గ్రామంలో ఉపాధి హామీ పనులు లను ఏపీఓ, ధనుంజయ రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ పీ ఓ. మాట్లాడుతూ గ్రామంలోని ప్రతికూలికి ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటాము. రైతులకు ఉపయోగపడేలా పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలందరూ అధిక మొత్తంలో (ఫీడర్ ఛానల్) కాలువ పనులు చేస్తున్న వారిని అకస్మాత్తుగా తనిఖీ చేశారు మాస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం కొలతల ప్రకారం పని చేసినట్లైతే అధిక మొత్తంలో కూలి పొందుతారని గ్రామంలో కూలీలందరూ 100 రోజుల పని దినాలు వినియోగించుకోవాలని. అలాగే కూలి ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని. ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వారణాసి గౌడ్, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ చీరల పంపిణీలో స్వల్ప ఉద్రికత

**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి మండలం గోపులాపురం లో మంగళవారం రోజు మహిళ సంఘం సభ్యుల ఆధ్వరంలో గ్రామ సర్పంచ్ సరిత బిచ్చా రెడ్డి ఇద్దరమ్మా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకులు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకున్నది మహిళ సంఘం సభ్యులు సర్ది చెప్పడంతో చీరల పంపిణీ కార్యక్రమం యధా విధంగా కొనసాగించారు. కార్యక్రమంలో ఏపీఓ తిరుపతయ్య ఉపసర్పంచ్ వేణుగోపాల్ మహిళలు సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారంల పంపిణీ

-గులాబీ జెండా ఎగరవేయాలని శ్రేణులకు పిలుపు
- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి
- బెదిరింపులకు భయపడొద్దని నేతల భరోసా





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పార్టీ అభ్యర్థులకు బీ-- ఫారంలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తూ గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీల బెదిరింపులు, కవ్వింపులకు భయపడవద్దని, పార్టీ శ్రేణుల వెంటే తాముంటామని, అన్ని విషయాలు తామే చూసుకుంటామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేసిన నేతలు, మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని, బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్, 12 సంవత్సరాలుగా దేశంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ గణనీయమైన అభివృద్ధి చేయలేకపోయాయని, అందువల్లే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. మహబూబ్ నగర్‌లో బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడంలో విఫలమై, అనేక పనులను మధ్యలోనే నిలిపివేసిందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్లు, మురుగు కాలువల పనులు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రెహమాన్ పాల్గొన్నారు.

# జన హృదయ నేత లక్ష్మారెడ్డికి జడ్చర్ల ఘన నీరాజనం

- పుట్టినరోజు వేడుకల్లో అడుగడుగునా సత్కారాలు
-1296 మంది పాల్గొన్న మెగా రక్తదాన శిబిరం విజయవంతం





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు జడ్చర్ల నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్చర్ల పట్టణంలోని వివిధ చౌరస్తాల్లో కేక్‌లు కట్ చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. అభిమానులు భారీ గజమాలలతో సత్కరించి నీరాజనం పలికారు. జడ్చర్ల నియోజక వర్గంలో మండల కేంద్రము ప్రధాన కూడలి, చౌరస్తాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అభివాదం చేస్తూ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ప్రేమ్ రంగ గార్డెన్స్‌లో నిర్వహించిన 22వ మెగా రక్తదాన శిబిరం విశేషంగా ఆకట్టుకుంది. ఈ శిబిరంలో మొత్తం 1296 మంది అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి సామాజిక సేవలో భాగస్వాములయ్యారు. రక్తదాతలను మాజీ మంత్రి స్వయంగా పలకరించి అభినందించారు. రక్తదానం ద్వారా అనేకమందికి ప్రాణదాతలుగా నిలుస్తున్న కార్యకర్తల ప్రేమ అమూల్యమని ఆయన అన్నారు. ఈ శిబిరంలో రెడ్‌క్రాస్, ఎస్‌విఎస్ హాస్పిటల్, మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి, నగర్ కర్నూల్, షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రులు, పాలమూరు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొని రక్త సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కొడుగల్ యాదయ్య, పిట్టల మురళి, రఘుపతి రెడ్డి, ప్రణిల్ చందర్, శంకర్ నాయక్, ఇంతియాజ్ ఖాన్, శ్రీకాంత్, సుధ బాల్ రెడ్డి, శశి రేఖ బాలు, పాండు యాదవ్, రాంమోహన్, దేవా దానిష్, పర్వత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కరాటే శ్రీను, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.



## కొల్లాపూర్ మున్సిపాలిటీ 19 వార్డుల కౌన్సిలర్లకు బి ఫామ్లు అందజేసిన మంత్రి జూపల్లి





**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**
పట్టణ పరిధిలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు 19 వార్డుల కౌన్సిలర్లకు బీఫారాలను అందజేశారు.
మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా విజయం సాధించి మున్సిపాలిటీ నీ కైవసం చేసుకుంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తుల బి ఫారాలు వారి పోటీ చేసిన వార్డుల పేర్లు.1 వ వార్డ్ పసుల సుజాత వెంకటేష్.2 వ వార్డ్ ఉడుతల జయలక్ష్మి మహేష్ యాదవ్.3 వ వార్డ్ - మాచుపల్లి సరోజ బాలస్వామి.4 వ వార్డ్- ఎండి ఖాదర్ పాషా.5 వ వార్డ్ - మేకల రమ్య నాగరాజు.6 వ వార్డ్ జ్యోతి రెడ్డి సత్యం.7 వ వార్డ్ బరిగేల శ్రీలక్ష్మి వేణుగోపాల్ యాదవ్.8 వ వార్డ్ - అన్వర్ పాషా.9 వ వార్డ్ - షేక్ రహీం పాషా.10 వ వార్డ్ - బోరెల్లి మహేష్.11 వ వార్డ్ - గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్.12 వ వార్డ్ - మేకల కిషోర్ యాదవ్.13 వ వార్డ్ - వంగ అనూష రాజశేఖర్ గౌడ్.14 వ వార్డ్ - సిబ్బడి నరసింహ రావు.15 వ వార్డ్ - మానవపాడు నరసింహ.16 వ వార్డ్ - పెబ్బేటి శేఖర్.17 వ వార్డ్ - కర్నె శివ.18 వ వార్డ్ - పాటపర్ల శ్రీదేవీ గౌతమ్ గౌడ్.19 వ వార్డ్ - కాటమోని లహరి వేణు గోపాల్ గౌడ్. అనంతరం బీఫామ్ పారాలను తీసుకొని కొల్లాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో కలెక్షన్ అధికారులకు 19 వార్డులకు పోటీ చేసిన అభ్యర్థులు బీఫామ్ పారాలను సమర్పించారు.

## ఎనిమిదో వార్డులో... చైర్మన్ అభ్యర్థి ఎడ్మ రాధిక సత్యం ప్రచారం

-మమ్మల్ని ఒక్క మారు ఆశీర్వదించండి
- ఎనిమిదో వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం
-చైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థి.. కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్య



**నాగర్ కర్నూల్ జనవరి 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో బి ఆర్ ఎస్ చైర్మన్ అభ్యర్థి ఎడ్మ రాధిక సత్యం మంగళవారం కౌన్సిలర్ అభ్యర్థి కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్యతో కలిసి ఎనిమిదవ వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి,కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ కాలనీవాసులు తమకు ఒక అవకాశం కల్పిస్తే, 8వ వార్డు కాలనీ రూపురేఖలను మారుస్తామని ఎన్నికల ప్రచారం నేపథ్యంలో హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలు అన్నీ వర్గాల వారు తమకు మద్దతు ఇవ్వడం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని కౌన్సిలర్ అభ్యర్థి కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్య స్పష్టం చేశారు. ప్రజల అకాంక్ష మేరకే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీరు ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపిస్తే, నిస్వార్థంగా పాలన కొనసాగిస్తానని తద్వారా తమ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి భాగ్యలక్ష్మి కోరారు. ప్రచార కార్యక్రమంలో కాలనీ యువకులు , మైనార్టీ నాయకులు జహీర్ మహిళలు తదితరులు ఉన్నారు